

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

మంగళవారం 20 మే 2025 పేజీలు 9




## వైభవంగా ముగిసిన కల్యాణ వేంకటేశ్వరస్వామి వసంతోత్సవాలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**

శ్రీనివాసమంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో మూడు రోజులు జరిగిన వసంతోత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు.

**వసంతోత్సవములు ప్రాముఖ్యత**

శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వారికి శ్రీవిశ్వావసు నామ సంవత్సరం, వైశాఖ మాసంలో త్రయాహ్నిక దీక్షతో ఈ మూడు రోజులు శ్రవణ నక్షత్రం నాడు పరిసమాప్తి అయ్యే విధంగా వసంతోత్సవ సేవ వేఖానసాగ మోక్తంగా వసంతోత్సవాలను నిర్వహిస్తారు. వసంత ఋతువులో ప్రకృతి ద్వారా ఆవిర్భవించిన ఫలములు, పుష్పములు స్వామికి సమర్పించి సర్వజగద్రక్షకుడిగా సర్వాంతర్యామిగా స్వామిని ప్రార్థించి ఆ శ్రీనివాసుని దివ్యానుగ్రహం పొందుటయే ఈ వసంతోత్సవం యొక్క అంతరార్థం. ఉదయం 8.30 నుండి 9.00 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవమూర్తులు, శ్రీసీతారామ లక్ష్మణ, ఆంజనేయ స్వామి, రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణుని ఉత్సవమూర్తులను వసంత మండపంలోకి వేంచేపు చేసి ఆస్థానం నిర్వహించారు. మధ్యాహ్నం 1.45 నుండి 3.30 గంటల వరకు ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం వైభవంగా జరిగింది. ఇందులో ముందుగా విష్వక్సేన

మిగతా 8లో

### గందరగోళంలో..

## సచివాలయ వ్యవస్థ

నిలకడ లేని క్రమబద్ధీకరణ

- ఇప్పటికే వివిధ విభాగాల్లో సిబ్బంది డిప్యూటేషన్
- మార్గదర్శకాల్లోనే అస్పష్టత
- కొలిక్కి తెచ్చేందుకు కూటమి ప్రభుత్వం కసరత్తు




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

పరిపాలనను ప్రజలకు దరిచేర్చాలి.. వారి గడప వద్దే ప్రభుత్వ సేవలు అందించాలని గత ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి దానిని నడిపింది. పోస్టింగ్ దగ్గర నుంచి పనుల వరకూ అంతా గందరగోళమే. కూటమి ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ప్రక్షాళనకు సిద్ధమవ్వగా అదో ప్రహసనంగా మారింది. గత ప్రభుత్వ మార్గదర్శకాల్లో నెలకొన్న అస్పష్టత.. సిబ్బంది సంఖ్యలో లెక్కలు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు నుండి, సిబ్బంది నియామకం వరకు ప్రతి దశలోనూ వైసీపీ ప్రభుత్వం లోపాల పుట్టగా మార్చింది. ఓ ప్రణాళిక లేకుండా సిబ్బంది నియామకాన్ని ఆయా వార్డులు, గ్రామాల అవసరాలను బట్టి కాకుండా మమ అనిపించే విధంగా తంతును పూర్తి చేసింది. ఇక మున్సిపాలిటీ, అంగన్వాడీలు ఇలా పలు విభాగాలకు సమాంతరంగా ఆ వ్యవస్థ పనిచేస్తుండడంతో ఉద్యోగులు ఒకరిమీద ఒకరు ఫిర్యాదు చేసుకునే వరకు పలుసార్లు వెళ్లడం వ్యవస్థ డొల్లతనానికి సూచికగా నిలిచింది. వాటిని సరిదిద్ది సచివాలయాల క్రమబద్ధీకరణ చేపట్టేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. ప్రజల అవసరాలకు అనుగుణంగా సిబ్బందిని సర్దుబాటు చేసే ప్రక్రియను చేపట్టింది. అయితే గత ప్రభుత్వం అవలంభించిన అస్తవ్యస్త విధానాలకు తోడు, ప్రస్తుతం జారీ చేసిన మార్గదర్శకాలలో కూడా స్పష్టత లేకపోవడంతో క్రమబద్ధీకరణ ప్రహసనాన్ని తలపిస్తోంది. పలువురు సచివాలయ ఉద్యోగులు ఇప్పటికీ డిప్యూటేషన్ పై వివిధ విభాగాల్లో ఉన్నారు. దీంతో అసలు ఏ శాఖలో ఎవరు ఉంటున్నారు.. ఎవరు ఎక్కడ పని చేస్తున్నారు. ఎవరు ఏపని చేస్తున్నారనే విషయంలోనే స్పష్టత లోపించింది. సచివాలయాలను ప్రజాప్రయోజనంగా మార్చడానికే ప్రభుత్వం ఈ రేషనలైజేషన్ నిర్ణయం తీసుకుంది. కానీ క్షేత్ర స్థాయిలో అనేక చిక్కుముడులు అలానే ఉన్నాయి. వాటి విషయంలో స్పష్టత ఇవ్వకుండా హడావిడిగా ఈ ప్రక్రియ చేపడితే అది కాస్త మొక్కుబడి తంతుగా మారి

మిగతా 2లో

## మిషన్‌శక్తి వన్‌స్టాప్ సెంటర్ పోస్టర్ ఆవిష్కరణ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

మిషన్ శక్తి కింద కొత్తగా జిల్లా ప్రారంభమైన తరువాత మిషన్ శక్తి వన్ స్టాప్ సెంటర్ తిరుపతి జిల్లా నందు ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల వైద్యశాలలో ప్రారంభించబడినది తెలిపారు. ఇందులో భాగంగా మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, మానసికంగా, లైంగిక హింసలకు పనిచేసే ప్రదేశాలలో హింసకు గురి అవుతున్నవారన్నారు. యాసిడ్ దాడులు, అక్రమ రవాణా, గృహహింస, బాలలపై లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, కిడ్నాపింగ్, సైబర్ నేరాలకు గురవుతున్న మహిళలకు ఒకే ప్రదేశంలో సేవ అందించటానికి సెంట్రల్ గవర్నమెంట్ ఆదేశాల మేరకు హింసకు గురైన మహిళలకు మిషన్ శక్తి వన్ స్టాప్ సెంటర్ నందు ఉచిత న్యాయ రక్షణ వైద్య కౌన్సిలింగ్ వసతి సహాయం కలదని తెలిపారు. ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181 గురించి అవగాహన ప్రజలలో అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శుభంబన్సల్, డీఆర్‌ఓ నరసింహులు, శిశు సంక్షేమ శాఖ అధికారి వసంత బాయి, డిఎంహెచ్‌ఓ బాలకృష్ణ నాయక్, డీసీహెచ్‌ఎస్ ఆనందమూర్తి తదితరులు పాల్గొన్నారు.





## నేడు చిత్తూరు నియోజకవర్గంలో తెదేపా మహానాడు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి మహానాడు కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే మహానాడు కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు వివిధ అంశాలపై చర్చించి తీర్మానాలు చేయనున్నట్లు చెప్పారు. మధ్యాహ్నం చిత్తూరు నగరపాలక పరిధిలో వార్డు స్థాయి కమిటీల ఎన్నిక చేపట్టనున్నట్లు వివరించారు. మహానాడు కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకులు

మిగతా 2లో

## పీజీఆర్‌ఎస్ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

**చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు**

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** పిజిఆర్‌ఎస్ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఎస్పీ మణికంఠ చందోలు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని ఏఆర్ పోలీసు కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్‌ఎస్ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠచందోలు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పి ఆపరేషన్స్ అడ్మిన్ ఇంచార్జ్ ఎస్.ఆర్.రాజశేఖర రాజు, డీటీసీ డీఎస్పీ జె.రాంబాబు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రజల నుండి 38 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం లేకుండా, వాటిని సమర్థవంతంగా తీర్చాలంటూ, అడిషనల్ ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదు దారులు జిల్లా నలుమూలల నుంచి వచ్చి, అడిషనల్ ఎస్పీ, డీఎస్పీని కలిసి తమ సమస్యలను వినిపించారు. ఫిర్యాదులకు స్పందిస్తూ, బాధితుల ఎదుటే వీడియో కాన్ఫరెన్స్, సెల్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదులన్నింటిపై చట్టపరమైన విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా సమస్యలు పరిష్కరించాలంటూ స్పష్టం చేశారు.



## నేడు చిత్తూరు నియోజకవర్గంలో తెదేపా మహానాడు

(మొదటిపేజీ తరువాయి)

పి.సునీల్ కుమార్, మారుతి ప్రసాద్ హాజరుకానునట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, క్లస్టర్, డివిజన్, పంచాయతీ ఇన్చార్జులు, అనుబంధ కమిటీల అధ్యక్ష, కార్యదర్శులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## అమెరికాలో ఎంఎస్ పూర్తి చేసిన తెలుగమ్మాయి కుప్పాల కీర్తి



**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండలంలోని మంగళపల్లి పంచాయతీ కుప్పాలపల్లి స్థానిక సర్పంచి కుప్పాల మురళి కుమార్తె కుప్పాల కీర్తి యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా చికాగో యూనివర్సిటీ ఇన్ విస్కాన్సిన్, మిల్వాకి నందు ఎమ్మెస్ పూర్తి చేసి హెల్త్ ఇన్ఫర్మేషన్ అండ్ సైన్స్ నందు పట్టా పొందారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలానికి చెందిన వ్యక్తి కావడంతో ఎంతోమంది ఈమెకు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు తమ కుమార్తె పట్ల ఆనందం వ్యక్తం చేశారు. కుప్పాలపల్లి గ్రామస్తులు కీర్తి మరింత గొప్ప స్థాయికి ఎదగాలని తమ గ్రామానికి మంచి పేరు తేవాలని గ్రామస్తులు కోరారు.

## మన్నూరు సుగుణమ్మకు అభినందనలు

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ గ్రీన్ రీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ మన్నూరు సుగుణమ్మకు, విజయవాడలోని ఐలాపురం హెూటల్ నందు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఏటుకూరి గిరిబాబు, రాష్ట్ర అధ్యక్షులు వీరవల్లి సాయి సత్యనారాయణ, తిరుపతి జిల్లా అధ్యక్షులు వీరకిరణ్, మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.



## బీటెక్ విద్యార్థిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి




**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** చంద్రగిరి ప్రాంతంలో ఉన్న శ్రీవిద్యానికేతన్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ 3వ సంవత్సరం చదువుతున్న జేమ్స్ అనే ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని తిరుపతి కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి డిమాండ్ చేశారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కొంతకాలంగా కులవివక్ష చూపిస్తూ, కొంతమంది రౌడీ షీటర్లతో కలిసి అత్యంత దారుణంగా కొట్టి,పలు విధాలుగా హింసించి,నోట్లో మూత్రం పోసి,దాదాపు రోజంతా అతన్ని రాడ్లతో కొట్టి హత్యాయత్నం చేసిన యశ్వంత్ నాయుడు, రూపీ, బ్లేడ్ కిరణ్, హెూటల్ ఎలైట్ పార్క్ యజమాని పవన్‌లపై హత్యాయత్నం, ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దీనంతటికీ కారకుడైన యశ్వంత్‌నాయుడు అనే కుల దురహంకార విద్యార్థినీ శాశ్వతంగా కాలేజీ నుండి తొలగించి మరే ఇతర కాలేజీలోనూ చదవడానికి అర్హతలేని విధంగా చూడాలన్నారు. ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా పోలీసులు ఫిర్యాదు తీసుకోవడానికి నిరాకరించడం దారుణం అన్నారు. ఈ ఘటన జరిగిన తర్వాత బాధితుడు ఫిర్యాదు చేయడానికి పోలీసులను సంప్రదించగా కొందరు అతనికి సహకరించకపోగా,కేసు పక్కదారి పట్టించడానికి ప్రయత్నించారని ఆయన ఆరోపించారు. సమావేశంలో మించాల తేజోవతి,వెంకటేష్ గౌడ్, మసీద్ పటేల్,హేమంత్ పాల్గొన్నారు.

## వాట్సాప్ మన మిత్ర ప్రజల చేతిలో ప్రభుత్వ సేవలు స్టాండ్స్‌ను సచివాలయం సిబ్బందికి అందజేసిన కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వాట్సాప్ మన మిత్ర ప్రజల చేతిలో ప్రభుత్వ సేవలు అని స్టాండ్స్‌ను సచివాలయం సిబ్బందికి అందజేసిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ జిల్లాలో 691 సచివాలయాలకు వాట్సాప్ మన మిత్ర ప్రజల చేతిలో ప్రభుత్వ సేవలు అని స్టాండ్స్‌ను సచివాలయం సిబ్బందికి సోమవారం అందజేసిన జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిఆర్ఓ నరసింహులు, అధికారి జి.వి నారాయణ రెడ్డి, డిస్టక్ కో ఆర్డినేటర్ జగదీష్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.




# గందరగోళంలో సచివాలయ వ్యవస్థ

(మొదటిపేజీ తరువాయి)

అసలు ఉద్దేశం నీరుకారిపోయే ప్రమాదం ఉంది. సచివాలయాలను కొలువుదీర్చినప్పుడు 21 విభాగాలను గుర్తించి, పోస్టింగ్ లకు వచ్చేప్పటికి శాఖలకే పరిమితమైంది. ఇక శాఖల వారీగా ఉద్యోగులను సగటున ఒక్కో సచివాలయంలో కొంత మందిని మాత్రమే నియమించింది. సరే వీరికి విధుల అప్పగింతలో గందరగోళమే నడిచింది. తిరుపతి ఉమ్మడి జిల్లాల పరిధిలో దాదాపు వేల సంఖ్యలో సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు కూటమి ప్రభుత్వం తేల్చింది. సచి వాలయాల ఏర్పాటు ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన జరిగింది తిరుపతి జిల్లాగా ఆవిర్భవించినప్పుడు సరిపడా సిబ్బంది లేకపోవడంతో వివిధ విభాగాల అవసరాలకు పలువురిని డిప్యూటేషన్ ప్రాతిపది కన నియమించుకున్నారు. వీరిలో అధికశాతం సచివాలయ సిబ్బందే ఉన్నారు. ప్రస్తుతం చేపడుతున్న సర్దుబాటులో బాగంగా మిగులు సిబ్బందిని క్రమబద్ధీకరణ లో భాగంగా కొత్తగా ఏర్పాటయ్యే సచివాలయాల్లో కొలువుదీర్చాలన్నది ప్రభుత్వ లక్ష్యం, కానీ ఆపరిస్థితి లేదని తెలుస్తోంది మరోవైపు రేషన లైజేషన్ కసరత్తు జరుగుతుండగానే అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని ఎప్పటి కకప్పుడు ప్రభుత్వానికి నివేదించేందుకు నియోజకవర్గానికి 5 గురు సచివాలయ సిబ్బందిని కేటాయించాలని ఆదేశాలు రావడంతో మొత్తం ప్రక్రియే గందరగోళాన్ని తలపిస్తోంది.

# కార్యకర్తలకు అండగా ఉంటా: ఎంపీ గురుమూర్తి

**కేవిబి పురం, మేజర్‌న్యూస్:** అధికార పార్టీ రెడ్ బుక్ ఓపెన్ చేసింది అని వైఎస్ఆర్సిపి పార్టీ వస్తే పంచాయితీలో, మండలాల్లో రెండేసి బుక్కులు ఓపెన్ చేస్తాం అని చెప్పారు. కార్యకర్తల పైన అన్యాయం కేసులు అనవసర కేసులు పెడితే పెడితే చూస్తూ ఊరుకునేది లేదని ఎంపీ గురుమూర్తి చెప్పడం జరిగింది. మండలంలోని ఆదవరం గ్రామంలో ఎంపీ గురుమూర్తి మరియు సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూక తోటి రాజేష్ చేతుల మీదుగా 11 లక్షల అరవై నాలుగు వేల రూపాయలతో ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా మండల వైయస్సార్సిపి అధ్యక్షులు గవర్ల కృష్ణయ్య, మండల ఎంపీపీ ముని లక్ష్మీ నందకుమార్ లాలి బాబుయాదవ్ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.కార్యకర్తలకు మనోధైర్యాన్ని ఇచ్చిన ఎంపీ గురుమూర్తి కండ్లురూ గ్రామానికి కూడా త్రాగునీటి దాహార్తి తీర్చడానికి త్వరలో మరో ఆరో ప్లాంట్ ను ఏర్పాటు చేస్తా అనీ మండల కేంద్రంలో 24 గంటల కేవీబీ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మరియు కోవనురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రాత్రులల్లో పరిసర గ్రామస్తులు పేషెంట్ హాస్పిటల్ కి రావడానికి ఇబ్బందికరంగా ఉన్నందున ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కె.వి బి పురానికి 25 లైట్లు కోవనూరుకు 10 లైట్లు ఏర్పాటు చేయాలని సభలో ఎంపీ ని అడగగా లైట్లుకు చర్యలు చేపడతామని ఏర్పాటు చేస్తామని ఎంపీ గురుమూర్తి హామీ ఇచ్చారు.మండలంలోని ఆదరం గ్రామంలో సోమవారం ఉదయం త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారానికి ఎంపీ గురుమూర్తి కె.వి.బి.పురం మండలం ఆధవరం గ్రామంలో ఎంపీ నిధులతో రూ.11.64 లక్షల వ్యయంతో నిర్మితమైన ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్, తిరుపతి ఎంపీ మద్దుల గురుమూర్తి కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇంజనీరింగ్ విద్యార్థిపై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి

### జిల్లా ఎస్పీకి ఫిర్యాదు



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థి జేమ్స్ పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని అంబేద్కర్ భవన్ చైర్మన్ పరమశివన్, దళిత సంఘం నేతలు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నేతలు పరమశివన్, అంబేద్కర్ స్టార్ కృష్ణ, ప్రసాద్ రావులు మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన ఇంజనీరింగ్ విద్యార్థి జేమ్స్ కులం పేరుతో దూషించి తీవ్రంగా గాయపరిచిన రౌడీషీటర్ల పై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. దాడిలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ఎస్పీ సానుకూలంగా స్పందించి జేమ్స్ న్యాయం జరిగేలా చూస్తానని, నిందితులను కఠినంగా శిక్షించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశానని చెప్పారు. ఎస్పీ ని కలిసిన వారిలో దళిత సంఘం నేతలు గిరి సుధాకర్ ధన శేఖర్ జయరాం శీను ఇంద్రముని రమేష్ పాల్గొన్నారు.

# భూ రికార్డులు తారుమారు

**పునబాక రెవిన్యూలో వీఆర్వో చేతివాటం**

**లక్షల్లో ముడుపులు అందుకొని భూ రికార్డు లు మార్చేసిన వీఆర్వో**

**ఆత్మహత్యే శరణ్యమంటున్న భూ భాధితులు**

**ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరిన భాదితులు**

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పునబాక గ్రామ పంచాయతీకి చెందిన రెడ్డి పల్లి దొరస్వామికి చెందిన సర్వే నెంబర్ 210 లో 24, 360లో 19,372లో 5బీలో గల 1 ఎకరా 50 సెంట్ల భూమిని పునబాక గ్రామ రెవిన్యూ అధికారి లంచాలు తీసుకుని ఇతరులకు కట్టబెట్టారని బాధితుడు రెడ్డిపల్లి దొరస్వామి ఆరోపించారు. మండలంలోని స్థానిక రెవిన్యూ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పునబాక గ్రామ రెవిన్యూలో వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న అధికారి రెడ్డి పల్లి విజయ్ కుమార్ దగ్గర లక్షల్లో భారీగా ముడుపులు అందుకుని తన పేరు మీద ఉన్న పొలాన్ని ఇతరుల పేరు మార్చేసారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయమై అప్పటినుంచి రెవెన్యూ అధికారులకు తెలిపినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన చెందారు. స్థానిక మండల రెవిన్యూ అధికారులు స్పందించక పోవడంతో కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశామని వారు తెలిపారు.దాదాపు కొన్ని రోజులు గడుస్తున్నా రెవెన్యూ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని తెలిపారు.1 ఎకరా 50 సెంట్లు భూమిని తన పేరిట ఆన్లైన్ చేయని పక్షంలో తనకు ఆత్మహత్యే శరణ్యమని తెలిపారు.1బి లో కాని రిజిస్టర్ డాకుమెంట్స్ లో తన పేరు మీద ఉన్న భూమిని రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్లే రెడ్డిపల్లి విజయ్ కుమార్ పేరుతో అక్రమ ఆన్లైన్ చేయడం జరిగిందని ఆరోపించారు. ఇప్పటికైనా రెవెన్యూ ఉన్నతాధికారులు తనకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో తనకు ఆత్మహత్యే శరణ్యమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యాగని బెన్నీ తదితరులు ఉన్నారు.

## పుచ్చలపల్లి 40వ వర్ధంతి

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** కమ్యూనిస్టు ఉద్యమ నేత పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం గూడూరు మండలం చెన్నూరు గ్రామంలో డాక్టర్ రామచంద్ర రెడ్డి ప్రజా వైద్య శాల రెడ్‌క్రాస్ సొసైటీ నెల్లూరు సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. 25 మంది దాతలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా సిపిఎం కార్యదర్శి వంద వాసి నాగరాజు నెల్లూరు జిల్లా చేతి వృత్తుల సమన్వయ కమిటీ కన్వీనర్ కటికాల వెంకటేశ్వర్లు సిపిఎం గూడూరు కన్వీనర్ జోగి శివకుమార్ రెడ్ క్రాస్ సంస్థ మోటివేటర్ ఎం మధు రామచంద్ర రెడ్డి ప్రజా వైద్యశాల డాక్టర్ ముంగర తేజ గూడూరు రీజనల్ కమిటీ సభ్యుడు ఆర్ శ్రీనివాసులు సిఐటియు గూడూరు పట్టణ అధ్యక్షుడు బివి రమణయ్య చెన్నూరు సిపిఎం పార్టీ కార్యదర్శి గుర్రం రమణయ్య కమిటీ సభ్యులు నారే వెంకటప్పయ్య ఎస్కే హారున్ భాష వెంకటేశ్వర్లు ఎస్.కె హారిఫ్ పాల్గొన్నారు.



## ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలకు 54 మంది గైర్హాజరు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లావ్యాప్తంగా సోమవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ మొదటి ద్వితీయ సంవత్సర సప్లమెంటరీ పబ్లిక్ పరీక్షలకు 54 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు ఇంటర్మీడియట్ బోర్డు తిరుపతి జిల్లా ప్రాంతీయ తనిఖీ అధికారి జీవి.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మార్నింగ్ సెషన్‌లో జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం కు చెందిన 83 మంది విద్యార్థులు హాజరవాల్సి ఉండగా 35 మంది హాజరయ్యారని, 48మంది గైర్హాజరయ్యారని తెలిపారు.మధ్యాహ్నం సెషన్‌కు సంబంధించి 16 మంది విద్యార్థులకు గాను 13 మంది హాజరయ్యారని, ముగ్గురు గైర్హాజరు అయినట్లు ఆర్‌ఐఓ వివరించారు.

## శ్రీవారిని దర్శించుకున్న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల వేంకటేశ్వర స్వామి వారిని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు దర్శించుకున్నారు. ఉదయం విఐపీ విరామ సమయంలో చైర్మన్ భువనేశ్వర్ కలితాతో కలసి కమిటీ సభ్యులతో కలసి స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండలంలో వేదపండితులు వేదఆశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు పట్టువస్త్రంతో సత్కరించి, శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## శ్రీవారిని దర్శించుకున్న పలువురు సినీ ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల వేంకటేశ్వర స్వామి వారిని పలువురు సినీ ప్రముఖులు దర్శించుకున్నారు. ఉదయం విఐపీ విరామ సమయంలో నటీమణులు జైచిత్ర, అషురెడ్డిలు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండలంలో వేదపండితులు వేద ఆశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు పట్టువస్త్రంతో సత్కరించి, శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.





## వెంకటేశ్వర స్వామి ఆలయ కుంభాభిషేకం

**సత్యవేడు మేజర్‌న్యూస్:** మండలంలోని ఓబులురాజు ఖండ్రిగ గ్రామంలో నూతనంగా నిర్మించిన వెంకటేశ్వర స్వామి ఆల యంలో కుంభాభిషేక మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి సత్యవేడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నూకతోటి రాజేష్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులకు గ్రామస్థులు హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ సంప్రదాయ పద్ధతిలో పొరోహితులు పూజలు నిర్వహించి హారతి, తీర్థ ప్రసాదాల అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు బీరేంద్ర వర్మ, సుశీల్ కుమార్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు వేలూరు రాకేష్, రమేష్ రెడ్డి మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రెండు పాడి ఆవులు చోరీ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణానికి సమీపంలోని బెరుపల్లి గ్రామంలో శనివారం వేకువ జామున గ్రామానికి చెందిన దీపిక, రెడ్డమ్మ రెండు కుటుంబాలకు చెందిన ఒక్కో పాడి ఆవు గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారని బాధితులు తెలిపారు. ఒక్కో పాడి ఆవు ధర లక్షపది వేలు, మరొకటి 75వేలు మతింపు ఉంటుందని తెలిపారు. బాధితులు పలమనేరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై సీఐ నరసింహరాజును వివరణ కోరగా రెండు పాడి ఆవులు చోరీ జరిగాయని బాధితులు ఫిర్యాదు చేశారని తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కులు పంపిణీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకుని పలువురుకి మంజూరైన చెక్కులను ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పంపిణీ చేశారు. సోమవారం ఉదయం క్యాంపు కార్యాయలంలో లబ్దిదారులకు మంజూరైన 12 లక్షల 98 వేల 788 రూపాయుల విలువైన 9 చెక్కులను పంపిణీ చేశారు. గూడూరు పట్టణం కు సాధుపేట సెంటర్ కి చెందిన ముప్పాల సుబ్బమ్మ రూ. 55000, మారిమాసి ధనమ్మ రూ.66900, చిల్లకూరు మండలం తిప్పగుంట పాలెం గ్రామానికి చెందిన సైదాపల్లి ప్రేమ్ సంపత్ కుమార్ రూ.351842, పల్లివానిదిబ్బ గ్రామానికి గ్రామానికి చెందిన కల్తిరెడ్డి బుజ్జమ్మ రూ.68572, కొత్తపాలెం గ్రామానికి చెందిన ఇరగరాజు వెంకటమ్మ రూ.44070, కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపల్లి గ్రామానికి చెందిన యానాటి రజనికి రూ.43400, వాకాడు మండలం - బాలిరెడ్డిపాలెం గ్రామానికి గుండాల అపర్ణకి రూ.552886, చిట్టమూరు మండలం మన్నెమాల గ్రామానికి చెందిన తిరుపాలుకి రూ.65918 సోమసముద్రం గ్రామానికి చెందిన దూడల జ్యోత్స్నకి రూ.50200 మంజూరు యినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పులిమి శ్రీనివాసులు, ఇజ్రాయేల్‌కుమార్, ఉచ్చూరు వెంకటేశ్వర్లురెడ్డి పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు లబ్దిదారులు పాల్గొన్నారు. లబ్దిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యేని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని సునీల్ కుమార్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు.



## వైస్ ఎంపీపీ-2గా వైఎస్ఆర్సిపి అభ్యర్థి విజయం

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** తవణంపల్లి మండల పరిధిలోని రెండవ వైస్ ఎంపీపీగా చెర్లోపల్లి ఎంపీటీసీ అనసూయమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల కమిషన్ రెండవ ఎంపీపీ స్థానంకు ఎన్నికల నిర్వహించేందుకు నోటిఫికేషన్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో సోమవారం ఎన్నికల అధికారి, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. పూతలపట్టు మాజీ శాసన సభ్యులు ప్రస్తుత పార్టీ ఇంచార్జ్ డాక్టర్ సునీల్ కుమార్ అనంతరం మొత్తం 15 మంది ఎంపీటీసీలు ఉండగా వైసిపికి సంబంధించిన ఎంపీటీసీలు 8 మంది ఎన్నికలకు హాజరయ్యారు. సభ్యులందరూ అనసూయమ్మకు వైస్ ఎంపీపీగా మద్దతు పలికారు. ఈ మేరకు రెండవ వైస్ఎంపీపీగా అనసూయమ్మను ప్రకటిస్తూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు డిపిఓ సుధాకర్ ప్రకటించారు. వైస్ ఎంపీపీ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం అనసూయమ్మ మాట్లాడుతూ తనపై నమ్మకముంచి వైస్ ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఎంపీటీసీలు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. అనంతరం మహిళా నాయకురాలు మాజీ ఎంపీపీ గీత హరికృష్ణ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేసే రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవడమే లక్ష్యంతో పనిచేస్తామన్నారు. ఎంపీపీ పట్నం ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన వైస్ ఎంపీపీ అనసూయమ్మకు ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నికలు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు చిత్తూరు వెస్ట్ సి ఐ శ్రీధర్ నాయుడు ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విభాగ అధ్యక్షులు మణిరాజ్ మండల ఆర్టిఐ అధ్యక్షులు సుబరేష్ బంగారుపాలెం సోషల్ మీడియా అధ్యక్షులు శైలేష్ బాబు, మండల జిల్లా రాష్ట్ర స్థాయి అనుబంద విభాగాల నాయకులు చిట్టిబాబు మురుగన్ పరదేశి జగన్నాథం చిన్నయ్య షణ్ముగం అనంత్ కుమార్ పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.





## శ్రీవారికి అఖండాలు విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారికి మైసూరు రాజమాత ప్రమోదాదేవి రెండు భారీ వెండి అఖండాల(అఖండ దీపాలు)ను సోమవారం విరాళంగా అందించారు. ఈ అఖండాలు గర్భగుడిలో వెలిగించే సంప్రదాయ దీపాలు. సుమారు 300 సంవత్సరాల క్రితం అప్పటి మైసూరు మహారాజు ఇలాంటి దీపాలను ఆలయానికి విరాళంగా అందించినట్లు చరిత్రలో ఉంది. ఇప్పుడు మళ్లీ మైసూరు రాజమాత వాటిని సమర్పించడం విశేషం. ఒక్కో వెండి అఖండం సుమారు 50కిలోల బరువుంటుంది. తిరుమలలోని రంగనాయకుల మండపంలో ఆమె ఈ భారీ వెండి అఖండాలను అందించారు. టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు డిఆర్‌డబ్ల్యూ కళాశాలలో ఉద్యోగ మేళా

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని డిఆర్‌డబ్ల్యు కళాశాలలోనేడు (20వ తేది) దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాల మరియు లక్ష్య ఫౌండేషన్ సంయుక్తంగా ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ హనుమంత్‌రావు తెలిపారు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహించి, వివిద పరిశ్రమలు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు.

# ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ రీజనల్ ప్రెసిడెంట్‌గా తహసునిసా బేగం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తహసూనిసా బేగం ఇంపాక్ట్ రీజనల్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకోవడం హర్షణీయ దగిన విషయం. ఆమె చేస్తున్న సేవలు, ఆమెలో ఉన్న నాయకత్వ లక్షణాలే ఈ పదవిని ఆహ్వానించాయి. ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ ఐకాన్ 2025 హైదరాబాదులో ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా కొత్త నేషనల్ బాడీని ఎన్నుకోవడం జరిగింది. ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్‌గా మాధవి, సెక్రెటరీ వెంకట్రావు, గంప భరత్, మరి కొత్త నేషనల్ వైస్ ప్రెసిడెంట్లని, రీజనల్ ప్రెసిడెంట్లని ఎన్నుకున్నారు. ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రస్తుత ఐసిఐ విస్డం క్లబ్ ప్రెసిడెంట్ తహసున్నిసా బేగం అని రీజనల్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నారు. తహసునిసాబేగం మాట్లాడుతూ ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్‌గా తను నిర్వహించే సేవ కార్యక్రమాలు ముఖ్యంగా గవర్నమెంట్ స్కూల్స్‌కి కాలేజెస్‌కి తను ఇస్తున్న సేవలు, కొత్తగా స్పీకర్లని ట్రైనర్లని ఇన్చార్జిగా ఉంటూ నిర్వహిస్తున్న కార్యక్రమాలని అభినందిస్తూ, ఇంపాక్ట్ విస్డం క్లబ్ తిరుపతిని బెస్ట్ క్లబ్‌గా అవార్డుని అంది అవార్డుని ఇస్తూ, రీజనల్ ప్రెసిడెంట్‌గా తనని ఎన్నుకున్నందుకు తనలో ఉండే లీడర్షిప్‌ని గుర్తిస్తూ తనకు ఇచ్చిన పదవికి తను తన రీజియన్‌లో తన రీజియన్‌ని డెవలప్ చేయడానికి కొత్త ట్రైనర్స్‌ని లీడర్స్‌ని, క్లబ్స్‌ని తీసుకోరాడానికి తనవంతు కృషి చేస్తానని సందర్భంగా తెలియజేశారు. గంప నాగేశ్వరరావుకి, శ్రీనివాస్ సోనుకి, రామ చంద్రుడుకి, శ్రీధర్ వీరమల్లకి, జానకి రామ్‌కి, నూనె సుదర్శన్, శ్రీధర్ వితలంకి ధన్యవాదాలు తెలిపారు.





# అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి : కలెక్టర్

**- ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 257 అర్జీలు**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం లో వచ్చిన అర్జీలను అత్యంత ప్రాధాన్యతతో సకాలంలో అర్థవంతంగా పరిష్కారం చూపాలని అని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓ లు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ అర్జీలను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలి అని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్,డి ఆర్ ఓ నరసింహులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు.

## కన్నుల పండువల రావి వేపచెట్లులకు వివాహం

**చౌడపల్లిరూరర్ మేజర్‌న్యూస్:** మండలం లోని చారాల పంచాయతీ జంగాలపల్లిలో సోమవారం రావి వేపచెట్టులకు కన్నుల పండువల వివాహాన్ని నిర్వహించారు. జంగాల పల్లికి చెందిన రవి అతని సోదరులు ఆరేళ్ల క్రితం గ్రామం నడిబొట్టులు రావి వేప చెట్లకు రచ్చబండ ఏర్పాటు చేసి నాగులరాలను ప్రతిష్టించారు. అప్పటినుంచి ప్రతి సంవత్సరం రావి వేప చెట్లకు వివాహం చేయించడం ఆనవాయితీగా వస్తోంది. వీటివల్ల లోకం సుభిక్షంగా ఉంటుందని వేద పండితుల మాటను పునికిపుచ్చుకున్న రవి అతని సోదరులు వివాహ మహోత్సవాన్ని నిర్వహిస్తూ వస్తున్నా రు. ఆయా ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి రావి వేపచెట్టుల వివా హాన్ని తిలకించారు. వేద పండితులు అగ్రహా రం ఆనందచార్యుల ఆధ్వర్యంలో వివాహ మహోత్సవాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు. అనంతరం నిర్వాహకులచే ఉచిత భోజన వసతి కల్పించారు.





# సీఎం కుప్పం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఈనెల 21న కుప్పంలో ప్రసిద్ధిగాంచిన అత్యంత వైభవంగా నిర్వహించే తిరుపతి ప్రసన్న గంగమాంబ గంగ జాతర సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో అందుకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్ల పై సోమవారం మధ్యాహ్నం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా ఎస్పీ మణికంఠ చందోలుతో కలిసి పరిశీలించారు. అడ్వాన్స్ సెక్యూరిటీ లైసెనింగ్ (ఏఎస్ఎల్)లో భాగంగా గుడిపల్లి మండలం ద్రావిడ యూనివర్సిటీ గ్రౌండ్ నందు హెలిపాడ్ లో బ్యారికేటింగ్ ఏర్పాటు, గ్రౌండ్ నందు శానిటేషన్ నిర్వహణ, సంబంధిత అంశాలపై చర్చించారు. అనంతరం పాతపేటలో వెలసిన శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ ఆలయం వద్ద అమ్మవారికి గౌ.ముఖ్యమంత్రి గారు పట్టు వస్త్రాలు సమర్పించడంలో భాగంగా ట్రాఫిక్ నియంత్రణ, బారికేడింగ్ ఏర్పాట్ల పై ప్రభుత్వ విప్ మరియు ఏం ఎల్ సి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి లు ఆలయ చైర్మన్ రవిచంద్రబాబుతో చర్చించారు. ఈ ఏఎస్ఎల్ కార్యక్రమంలో టిటిడి పాలక మండలి సభ్యులు వైద్యం శాంతారామ్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ నందకిషోర్, పిఆర్ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి, డిస్టిక్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, కుప్పం ఆర్డిఓ శ్రీనివాసరాజు, ఏఆర్ డిఎస్ పి.మహబూబ్ బాషా, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మొగిలి దేవరకొండను సందర్శించిన ఎమ్మెల్యే ఆరణి

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండలంలోని మొగిలి పంచాయతీలో గల పార్వతీ పరమేశ్వర దేవరకొండను తిరుపతి శాసనసభ్యులు ఆరని శ్రీనివాసులు తన సతీమణితో సోమవారం ఉదయం దర్శించుకున్నారు. మొగిలి ఆలయానికి చెందిన శీను స్వామి నిర్వహించిన హెూమం కార్యక్రమంలో దేవరకొండలో ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు తన సతీమణితో పాటు పాల్గొన్నారు. హెూమం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు దంపతులకు అర్చకులు శీను స్వామి శాలువా కప్పి పూలమాలవేసి హారతులను అందజేసి వేదమంత్రాలతో వారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో రాగి మానుపెంట సర్పంచి తోట శ్రీహరి, బాలచంద్ర,మొగిలి మంజునాథ్, నెహ్రూ రాయల్, కిషోర్ రాయల్, కుమార్, జనార్దన్ గౌడ్, నీరజాక్షులు గౌడ్, పవన్ కుమార్, అనిల్, మొగిలి సోమశేఖర్ నాయుడు, గోపి తదితరులు పాల్గొన్నారు.



# ఆదరం గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**- ఎంపీ నిధులతో పూర్తయిన ఆర్ఓ వాటర్ ప్లాంట్ నిర్మాణం**
**- ప్రారంభించిన ఎంపీ గురుమూర్తి, సమన్వయ కర్త రాజేష్**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి పార్లమెంటు పరిధిలోని సత్యవేడు నియోజకవర్గం, కె.వి.బి.పురం మండలం ఆధరం గ్రామంలో ఎంపీ నిధులతో రూ.11.64 లక్షల వ్యయంతో నిర్మితమైన ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్, తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు. గ్రామ మహిళా సర్పంచ్ రిబ్బన్ కట్ చేసి వాటర్ ప్లాంట్ ప్రారంభించగా, ఎంపీ గురుమూర్తి స్విచ్ నొక్కి వాటర్ ప్లాంట్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా నూకతోటి రాజేష్ మాట్లాడుతూ, గత ఎన్నికల ప్రచార సమయంలో గ్రామస్తులు విన్నవించిన తాగునీటి సమస్యను ఎంపీ గురుమూర్తి నిధులు కేటాయించి పరిష్కరించారని పేర్కొన్నారు. దీర్ఘకాలంగా తాము ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు పరిష్కారం చూపిన ఎంపీ గురుమూర్తికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ, మంచి మెజారిటీ అందించిన సత్యవేడు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఎన్నికల హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. నాడు ఇచ్చిన మాట ప్రకారం వాటర్ ప్లాంటు నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. అలాగే మరో సమస్య అయిన



కాళంగి రిజర్వాయిర్ గేట్ల మరమ్మతు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని తెలిపారు. ప్రజల సమస్యలను స్థానిక నాయకుల ద్వారా లేదా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. వైఎస్సార్అ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అక్రమ కేసుల విషయంలో పార్టీ లీగల్ సెల్ ద్వారా సహాయం అందిస్తామని కలిసి కట్టుగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. అధికారుల పనితీరు పారదర్శకంగా ఉండాలని, లేకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు.

## టిడిపి మండల అధ్యక్షుడుగా తిరుమలరెడ్డి- ఉపాధ్యక్షులుగా మోహన్ మురళి, గిరిధర్ రెడ్డి ఎన్నిక

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా రాయలచెరువు గ్రామానికి చెందిన మేకల తిరుమలరెడ్డి రెండవసారి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఉపాధ్యక్షుడిగా రామచంద్రపురం మండలం పుల్లమనాయుడు కండ్రిగ గ్రామానికి చెందిన తనికొండ మురళీమోహన్ నాయుడు సి. రామాపురం గ్రామానికి చెందిన కొట్టే గిరిధర్ రెడ్డి లను నియమించారు. సోమవారం రామచంద్రపురం మండలంలోని మిట్టూరు కమ్యూనిటీ హాల్‌లో మండల సమస్త గత ఎన్నికలను నిర్వహించారు. తిరుపతి రూరల్ మండలం చెందిన గణపతి నాయుడు భాస్కర్ రెడ్డి మునిశేఖరులు పరిశీలకులుగా హాజరయ్యారు. వీరి సమక్షంలో మండల ప్రధాన కార్యదర్శిగా రావిళ్ళ వారి పల్లి గ్రామానికి చెందిన గిరిబాబు,, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా నడవలూరు గ్రామానికి చెందిన కమలాకర్ రెడ్డి, పెద్ది నాయుడు, కమ్మ కండ్రిగ గ్రామానికి చెందిన రాఘవేంద్ర నాయుడు, నూతుగుంటపల్లి గ్రామానికి చెందిన తాతిరెడ్డి






వెంకటేష్ రెడ్డి లు కార్యదర్శులుగా సి రామాపురం గ్రామానికి చెందిన రవి ప్రసాద్, నూతుగుంటపల్లి గ్రామానికి చెందిన పంతల వెంకటేష్, గంగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వాసు యాదవ్ లు కోశాధికారిగా కమ్మపల్లి గ్రామానికి చెందిన మధుసూదన్ నాయుడు లు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చినబాబు,జనార్దన్ చౌదరి, నరసింహారెడ్డి, ఉమాపతి నాయుడు, సురేంద్ర నాయుడు, ముని రామిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, సుబ్రహ్మణ్యం యాదవ్, కోర హరి ప్రసాద్ నాయుడు,సునీల్ యాదవ్, సోము రాయల్, జేడీ జగన్ రాయల్, కోటేశ్వర్ రెడ్డి, సిద్దయ్య యాదవ్, నాగార్జున యాదవ్, విజయ్ కుమార్ రెడ్డి, రమణారెడ్డి, నరసింహారెడ్డి, చిట్టిబాబు రాయల్, యారం జోహార్ రావు రాయల్ ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శీ పరశురామేశ్వర స్వామి సేవలో పోలీస్ డైరెక్ట్ జనరల్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం గుడిమల్లం పరుశురామేశ్వర స్వామి దర్శనంనకు పోలీస్ డైరెక్ట్ జనరల్ ఆంజనేయ కుమార్ దంపతులు విచ్చేశారు. వారికి ఆలయ మర్యాదలతో ఆలయ మాజీ చైర్మన్ బత్తల గిరినాయుడు, కార్యనిర్వహణ అధికారి స్వామి అమ్మవార్ల దర్శనాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వేద పండితుడిచే ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి శ్రీనివాసరావు. ఏర్పేడు సిఐ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. పోలీస్ డైరెక్టర్ కు స్వాగతం పలుకుతున్న దేవస్థానం అధికారులు పోలీస్ డైరెక్ట్ జనరల్ అంజని కుమార్, దంపతులు. శ్రీకాళహస్తి మేజర్ న్యూస్: ఏర్పేడు మండలం గుడిమల్లం పరుశురామేశ్వర స్వామి దర్శనంనకు పోలీస్ డైరెక్ట్ జనరల్ ఆంజనేయ కుమార్ దంపతులు విచ్చేశారు. వారికి ఆలయ మర్యాదలతో ఆలయ మాజీ చైర్మన్ బత్తల గిరినాయుడు, కార్యనిర్వహణ అధికారి స్వామి అమ్మవార్ల దర్శనాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వేద పండితుడిచే ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి శ్రీనివాసరావు. ఏర్పేడు సిఐ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల్లో కూటమి నాయకులు గెలిచి తీరాలి

**- గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత పటిష్టం చేయాలి**
**- కడపలో జరిగే మహానాడు పండుగను విజయవంతం చేయాలి**
**- నియోజకవర్గ మినీ మహానాడులో ఎమ్మెల్యే అమర్**

**పలమనేరు, మేజర్‌న్యూస్:** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి నాయకులు వందకు వందశాతం గెలిచి తీరాలని పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నియోజకవర్గ టిడిపి మినీ మహానాడు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నాయకులనుదేశించి ఆయన ప్రసంగించారు. పార్టీని గ్రామస్థాయి నుంచి పటిష్టం చేసేందుకు నాయకుడు కృషి చేయాలి అన్నారు. ఇక పార్టీ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు చురుగ్గా పాల్గొనాలని నాయకులు సమన్వయంతో సమిష్టిగా కలిసి పనిచేసి ప్రభుత్వ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా ఇప్పటికే పలు కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని త్వరలో తల్లికి వందనం, ఉచిత బస్సులతో పాటు అంచలంచెలుగా అన్ని హామీలను నెరవేర్చడం జరుగుతుందన్నారు. జగన్ రాష్ట్రాన్ని



అధోగతి పాలు చేస్తే ఎన్ని ఇబ్బందులు ఉన్నా బాబు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారన్నారు. నిత్యం ప్రజల్లో ఉండాలని నాలుగేళ్లు ప్రజలకు మంచి చేసి మీరు బలపడాలి. మీరు బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుందన్నారు. నాయకులను అధికంగా రాజకీయంగా బలోపేతం చేయడానికి పార్టీ అండగా ఉంటుందని ఇక నామినేటెడ్ పదవులు వచ్చినా రాకపోయినా క్రమశిక్షణతో పార్టీ కోసం నిబద్ధతతో పనిచేయాలని అటువంటి వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో హంద్రీనీవా లైనింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయని, ఈఏపీ, ఉపాధి హామీ పథకం ద్వారా నియోజకవర్గంలోని అన్ని రోడ్లను పూర్తి చేస్తున్నామని వివరించారు. రాజకీయాల్లో అవకాశాలు వస్తూ ఉంటాయని గ్రామస్థాయి నుంచి మంత్రి దాకా ఎదగడానికి తనకు ఎన్టీఆర్, బాబు కల్పించిన అవకాశమే కారణమని పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి ఉంటానన్నారు. పదవి ఉన్నా లేకపోయినా ఎన్టీఆర్ ఆశయ సాధన కనుగుణంగా బతికినంత కాలం పని చేస్తానని పేర్కొన్నారు. ఈనెల 27,28,29 తేదీలలో కడపలో జరగనున్న మహానాడు పండుగకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతనికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నేతలు కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.... ఈ మహానాడు కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ జయప్రకాష్ , మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, రంగనాథ్, కుట్టి, సోమశేఖర్ గౌడ్, ఆనంద్, నాగరాజు రెడ్డి లతో పాటు సీనియర్ నాయకులు ఆర్.వి.బాలాజీ, రామచంద్ర నాయుడు, విజయ భాస్కర్ రెడ్డి, బ్రహ్మయ్య, సుబ్రహ్మణ్యం గౌడు, చౌడప్ప, చెంగారెడ్డి, ముబారక్, మహిళా నాయకురాళ్లు శివకుమారి,,ప్రమీల, పర్వీన్ చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.



# మామిడి ఫ్యాక్టరీ యజమానులకు బ్యాంకు వారు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలి

**జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నుండి మామిడి ఫ్యాక్టరీ యజమానులకు బ్యాంకు వారు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, బ్యాంకు అధికారులతో కలిసి కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ వర్చువల్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడు తూ మ్యాంగో పల్ప్ ప్రాసెసింగ్ సంస్థలు గత రెండు సంవత్సరములుగా పల్ప్(జ్యూస్) అమ్ముడుపోనందున చాలావరకు సంస్థల నందు నిల్వలు ఉన్నాయని పేరుకు పోయిన నిల్వలు అధికంగా ఉన్నందున బ్యాంకు వారికి కట్టవలసిన. వడ్డీని 6 మాసములు పొడిగిం చవలసినదిగా గత సమావేశంలో కోరియున్నందున వారు కోరిన విషయాలను ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ వారితో మామిడి ప్రాసెసింగ్ యాజమాన్యం వారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించగా వారు సానుకూలంగా స్పందించి ప్రత్యేక డిసిసి జరిపి ఈ అంశములను ఆమోదింపచేసి ప్రభుత్వానికి తెలియపరచ వలసినదిగా తెలిపి ఉన్నారని అన్నారు అందులో భాగంగా నేడు ప్రత్యేక డిసిసి సమీక్ష సమావేశంలో అందరూ బ్యాంకు అధికారులు పాల్గొనడం జరిగిందన్నారు ఈ సమీక్షలో అన్ని బ్యాంక్ అధికారులు మ్యాంగో పల్ప్ ప్రాసెసింగ్ సంస్థలకు 6 మాసముల పాటు వడ్డీని పొడిగించుటకు బ్యాంకుల వారు ఆమోదం తెలిపి ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారని తెలియజేసారు. ఈ సమావేశంలో ఉద్యానశాఖా ధికాదికారి దశరథ రామి రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ గుంటూరు రవికుమార్, ఇతర బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తుల నుండి కాపాడుకుంటాం

**- ఎమ్మెల్యే వి ఎం థామస్**

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ప్రకృతి విపత్తుల నుండి ప్రజలను కాపాడుకుంటామని గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ అన్నారు. నియోజకవర్గంలోని వెదురు కుప్పం మండలం బండ మీద ఇండ్లు గ్రామానికి చెందిన శ్యామల గంగాధర్ ఇంటిపై శనివారం రాత్రి అకాల వర్షంతో పిడుగు పడి ఇల్లు దగ్ధం కావడంతో వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ప్రకృతి విపత్తుల కారణంగా ప్రజలకు సంబంధించి నష్టాలను తెలుసుకొని వారిని అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోనున్నట్లు వివరించారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చేకూర్చారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వెదురుకుప్పం క్లస్టర్ ఇంచార్జ్ మోహన మురళి బాధిత కుటుంబాలకు బియ్యం, బట్టలు, నిత్యవసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నేతలు పాల్గొన్నారు.



## తవణంపల్లిలో రాజకీయ ప్రకంపనలు

# వైసీపీ ఎంపీటీసీ బాబు రాజీనామా

**బంగారుపాలెం మేజర్‌న్యూస్:** తవణంపల్లి మండలంలో రాజకీయంగా సంచలనం సృష్టిస్తూ వైసీపీ ఎంపీటీసీ బాబు తన ఎంపీటీసీ పదవికి, పార్టీకి రాజీనామా చేశారు. మండల వైస్ ఎంపీపీ ఎన్నికల సందర్భంగా జరిగిన పరిణామాలతో తీవ్ర అసంతృప్తికి లోనైన ఆయన, తన రాజీనామా పత్రాన్ని ఎంపీడీవోకు అధికారికంగా సమర్పించారు. ఈ సందర్భంగా తవణంపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాబు మాట్లాడుతూ... పార్టీ కోసం తాను ఎన్నో సంవత్సరాలు కష్టపడి పనిచేశానని, నిస్వార్థంగా పార్టీకి సేవలు అందించానని గుర్తు చేశారు. అయితే ఈ రోజు జరిగిన మండల స్థాయి ఎన్నికలలో బీసీ వర్గానికి అన్యాయం జరిగిందని,




పార్టీలో తగిన గుర్తింపు లేకపోవడంతో తాను తీవ్ర నిరాశకు గురయ్యానని వెల్లడించారు. బీసీ వర్గానికి చెందిన తనకు అన్యాయం జరిగినా పార్టీ పెద్దలు స్పందించకపోవడంతో, నిరవధికంగా పార్టీలో కొనసాగించడం సబబుకాదని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తాను తీసుకోబోయే తదుపరి రాజకీయ నిర్ణయం త్వరలో ప్రకటిస్తానని వెల్లడించిన బాబు... తన భవిష్యత్ కార్యాచరణపై స్పష్టత కలిగిన ప్రకటన చేస్తానని తెలిపారు. ఈ పరిణామాలు తవణంపల్లి మండల రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# ప్రత్యేక అలంకరణలో శ్రీకొండ మల్లీశ్వర స్వామి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలం లోని మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి అభిషేక పూజలు చేశారు.సోమవారం శ్రీ కొండమల్లీ శ్వర స్వామినిప్రత్యేకంగా అలంకరించారు. స్వామి వారికి అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వహులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.



# మృతి చెందిన పిల్లల తల్లిదండ్రులకు చెక్కుల పంపిణీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రమాదవశాత్తు ఆదివారం కుప్పం మండలం దేవరాజపురం గ్రామం లోని ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు పిల్లలు మరణించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సూచనల మేరకు మరణించిన ఒక్కొక్క చిన్న పిల్లల కుటుంబానికి ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, కుప్పం ఆర్ డి ఓ శ్రీనివాస్ రాజు చేతుల మీదుగా సోమవారం వారి పిల్లల తల్లిదండ్రులకు లక్ష రూపాయలు చెక్కును నష్ట పరిహారంగా అందజేశారు. మరణించిన పిల్లల వివరాలు..శరవణ, యశోదల కుమారుడు అశ్విన్, తిరుపతి వరలక్ష్మి ల కుమార్తె గౌతమి, రాజా, సుమతిల కుమార్తె షాలిని.



# పొంగిన గౌనివాని చెరువు

**- ఆనందం వ్యక్తం చేసిన రైతులు**

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండలంలోని మొగిలివారి పల్లి పంచాయతీ పరిధిలో గల గౌని వానిచెరువు ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి సుమారు నాలుగు పదున్ల పైన వర్షం కురవడంతో చెరువులోని వర్షపు నీరు మొరవపోవడంతో అక్కడి చుట్టుపక్కల రైతులు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.ఎండాకాలంలో కూడా ఎన్నడూ లేని విధంగా వర్షాలు రావడం పట్ల సుమారు 700 అడుగుల వరకు బోర్లు వేసిన నీళ్లు రాకపోవడంతో, నిరాశ పడిన రైతులు ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి రైతులు ఆనందం పట్టలేకపోయారు. గతంలో ఎండాకాలంలో ఎన్ని బోర్లు వేసిన నీరు రాక రైతులు నష్టపోయే వారని, మే నెలలో ఇటువంటి వర్షాలు కురుస్తాయని ఎప్పుడూ ఊహించలేదని తమ పాలిట గంగమ్మ తల్లి



ఉందని, పడిన వర్షానికి తొందరలో అమ్మవారికి పొంగల్ లో పెట్టే కార్యక్రమం కూడా నిర్వహిస్తామని రైతులు తెలిపారు.కార్యక్రమంలో గ్రామస్తులు కమల్నాథరెడ్డి, ధనంజయ నాయుడు, మంజునాథ నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, నీరజాక్షల నాయుడు, తులసి రామ్ నాయుడు,జగదీశ్వర్ నాయుడు, వర్షం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.



## వైసీపీ నుండి టీడీపీలోకి చేరిక

**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చెక్కునత్తం గ్రామ పంచాయతీలోని వైసీపీకి చెందిన పలువురు సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్, కడ పొలిటికల్ చైర్మన్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ లో చేరిన వారి వివరాలు మురుగేష్ (వాలంటీర్),సి.రాజప్ప, చంద్రప్ప, వి.మురుగేష్ (ఆర్ముగం )రాజా, ఓం శక్తి గురుస్వామి డి. వెంకటేష్ తదితరులు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జి మహేంద్ర, రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, యూనిట్ ఇంచార్జి కనకరాజు, పార్టీ అధ్యక్షులు బీరప్ప, సీనియర్ నాయకులు తిమ్మప్ప, మాజీ సర్పంచ్ దేవేంద్ర, రాము తదితరులు పాల్గొన్నారు.

## రికార్డు స్థాయిలో సూపర్ సిక్స్ పథకాల అమలు



**గుడిపాల, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రికార్డు స్థాయిలో ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తుందని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోళ్ల హేమాద్రి నాయుడు చెప్పారు. సోమవారం హేమాద్రి నాయుడు గుడిపాలలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రధాన హామీలన్నీ అమలు చేసే తేదీలను ప్రకటించడం శుభ పరిణామం అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఇప్పటికే పింఛన్లను పెంచి ఇవ్వడం జరుగుతుందని, జూన్ 12న వితంతు, ఒంటరి మహిళలకు కొత్త పింఛన్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ అమలు చేస్తుండగా.. “తల్లికి వందనం పథకాన్ని” పాఠశాల తెరిచే రోజునే అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం పథకం అమలు చేయనుస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించడం జరిగిందన్నారు. సంక్షేమ పథకాల అమలకు సంబంధించి సంక్షేమ క్యాలెండర్‌ను ప్రకటించడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్కువ సమయంలోనే నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు.

## పండ్ల తోట పెంపకాన్ని ప్రోత్సహించండి



**గుడిపాల, మేజర్‌న్యూస్:** పండ్లతోట పెంపకాన్ని ప్రోత్సహించేందుకు రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ సహాయ పతక సంచాలకులు డాక్టర్ బండారు సుబ్రహ్మణ్యం అన్నారు. సోమవారం గుడిపాల మండలంలో క్షేత్ర సహాయకులతో సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం 100 మంది శ్రామికులతో పని చేపట్టాలని, గ్రామాల్లో సోక్ పిట్స్, కంపోస్ట్ పిట్స్, పశువుల నీటి తొట్లు, షెడ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే ఐదు ఎకరాల లోపు భూమి కలిగిన అర్హులైన చిన్న రైతులకు మామిడి, జామ, సపోటా, అలరీ నేరేడు, కొబ్బరి, నిమ్మ, డ్రాగన్ ఫ్రూట్ వంటి పండ్లతోటల పెంచేందుకు ఆసక్తి ఉన్న రైతులను గుర్తించాలన్నారు. అనంతరం ఆది లక్ష్మాంబాపురం గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన పశువుల నీటి తొట్టిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీనివాసులు, జేఈ మునిరత్నం, సాంకేతిక సహాయకులు సుందర్, బీఎఫ్టీ చంద్రశేఖర్, సర్పంచ్ గుర్రప్ప నాయుడు,క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని కాపు మొండి వెంగన పల్లి పంచాయతీ బండమీద ఇండ్లు గ్రామంలో ఎన్ శ్యామల గంగాధరం లకు సంబంధించిన ఇంటిపై శనివారం రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా భయంకరమైన శబ్దాలతో పిడుగులు పడడంతో ఇల్లు దెబ్బతింది. ఇంటిలో ఉన్న వరి ధాన్యం, బియ్యం, వేరుశనగ కాయలు పూర్తిగా కాలిపోయాయి. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం బండమీద ఇండ్లు గ్రామానికి వెళ్లి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా పది వేల రూపాయలు ఆర్థిక సాయం, బియ్యం, వంట సామాగ్రిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం స్పందించి పిడుగుపాటుకు గురైన కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చలం పాలెం సుకుమార్, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు బట్టే సుబ్రమణ్యం, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు బండి హేమ సుందర్ రెడ్డి, జిల్లా పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మరకాల కుప్పం రామయ్య, మండల యూత్ లీడర్ బోడి రెడ్డి నరేష్ రెడ్డి, మండల రైతు విభాగం నాయకులు పాత గుంట బొజ్జా రెడ్డి, సంతబయలు సర్పంచ్ రాజేశ్వరి పెద్దిరెడ్డి, మాజీ ఎంపీటీసీ జయమ్మ, స్థానిక నాయకులు సుబ్బయ్య, మనీ, కుప్పెలయ్య, కృష్ణయ్య, చిన్నబ్బా పెద్దబ్బా తదితరులు పాల్గొన్నారు.

## భారత సైన్య పోరాట ఫలితమే ఆపరేషన్ సింధూర్ విజయం



**కేవిబి పురం మేజర్‌న్యూస్:** మన భారత దేశ సైనికుల వీరోచిత పోరాట ఫలితమే ఆపరేషన్ సింధూర్ విజయమని మండల తెలుగుదేశ పార్టీ అధ్యక్షులు రామంజుల నాయుడు ,గోపినాథ్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం 6 గంటలకు పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కేవీబి పురంలో ర్యాలీకి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. మండలంలోని సహా ప్రజలందరూ జాతీయ జెండాలు చేత పుచ్చుకొని సాయిబాబా గుడి వద్ద నుండి తాహసిల్దార్ కార్యాలయం వద్ద ర్యాలీ సైన్యానికి మద్దతుగా నినాదాలు చేస్తూ వెళ్లారు. ఈ సందర్భంగా రామంజుల నాయుడు, గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ భారత సైన్యానికి దేశంలోని ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు తెలపాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. సైన్యం లోని ప్రతి ఒక్కరు తమ ప్రాణాలను లెక్కచేయకుండా, వారి కుటుంబాన్ని సైతం వదలి యుద్ధంలో పోరాడి ఈ విజయాన్ని దేశానికి అందించారన్నారు.మన దేశ సైన్యం దెబ్బకు ఉగ్రవాద పాకిస్తాన్ విలవిలలాడి కాళ్ల బేరానికి వచ్చిన సంగతిని వారు గుర్తు చేశారు.వారి సేవలు వృధా పోకూడదని, భారత ప్రజలు అందరూ ఐకమత్యంగా ఉంటూ మన శత్రుదేశాలకు బుద్ధి చెప్పే విధంగా నడుచుకోవాలని వారు ఆకాంక్షించారు. అలాగే ఈ యుద్ధంలో మరణించిన వీర సైనికులకు రామాంజుల నాయుడు, గోపీనాథ్ రెడ్డి , మండల తెలుగుదేశం కార్యకర్తలు శ్రద్ధాంజలి ఘటించారు. యుద్ధంలో మరణించిన వారి కుటుంబాన్ని భారత ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని, వారి త్యాగం చిరస్మరణీయమని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కుల మతాలకు అతీతంగా భారీ సంఖ్యలో ప్రజలు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొని సంఘీభావం తెలిపారు.



## తొట్టంబేడు టీడీపీ అధ్యక్షులుగా రావిళ్ళ ముని రాజా నాయుడు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఆ పార్టీ సీనియర్ నాయకుడు ఆర్ మునిరాజా నాయుడుని ఏకగ్రీవంగా ఎన్నికైయ్యాడు. ఈ మేరకు ఈ సందర్భంగా సుదీర్ఘంగా తెలుగుదేశం పార్టీకి అభివృద్ధికి కృషి చేసి చేసిన గాలి మురళి నాయుడుని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహాకుంబాభిషేకంలో పాల్గొన్న ఎమ్మెల్యే భాను

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న చింతల పట్టెడ నందు అరుల్మిగ శ్రీశ్రీ శరవన వినాయగర్ ఆలయం మహా కుంభాభిషేక కార్యక్రమంలో పాల్గొన్న నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్, అనంతరం ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికి దర్శనం కలిగించి ఆలయం మర్యాదలు చేపట్టారు.

## పెమ్మా రెడ్డి త్రిలోక్ చంద్రారెడ్డికి మాతృవియోగం

**– ప్రభావతమ్మ పార్థివదేహానికి నివాళులు అర్పించిన మాజీ డిప్యూటీ సీఎం, మాజీ ఎమ్మెల్యే**



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేటకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెమ్మా రెడ్డి త్రిలోక్ చంద్ర రెడ్డికి మాతృవియోగం కలిగింది. త్రిలోక్ చంద్ర రెడ్డి మాతృమూర్తి ప్రభావతమ్మ ఆదివారం మృతిచెందారు. ఈ సమాచారం తెలుసు కున్న మాజీ ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి, సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, మాజీ ఎన్డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, సూళ్లూరుపేట ఎంపీపీ అల్లూరు అనీల్ రెడ్డి, శ్రీ చెంగాళమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ దువ్వూరు బాలచంద్రా రెడ్డిలు సూళ్లూరుపేటలోని త్రిలోక్ రెడ్డి నివాసానికి చేరుకుని ప్రభావతమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం త్రిలోక్ రెడ్డిని పరామర్శించి సంతాపం తెలియజేశారు.

## దళిత విద్యార్థి జేమ్స్‌పై దాడి అమానుషం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రంగంపేట, విద్యానికేతన్ ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ చదువుతున్న జేమ్స్ అనే దళిత విద్యార్థి పై దాడి చేసి చంపాలనుకోవడం అమానుషమని, దీనికి బాధ్యులైన వారిని తక్షణం అరెస్టు చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పి.వెంకటరత్నం సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.కులం పేరుతో దూషించిన వారిపై ఎదురు తిరిగి మాట్లాడినందుకు అతనిపై కక్ష కట్టి అంతమొందించాలని కుట్రపన్ని,రౌడీ షీటర్ సాయి రూపేష్ చోటు బ్లేడ్ గ్యాంగ్ చేత దాడి చేయించడమే కాకుండా,కాళ్లతో కట్టి అతని మూత్రం అతనికే తాగించి దుర్మార్గంగా వ్యవహరించడం దారుణమన్నారు. దాడికి కారణమైన వారిపై తక్షణం ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంతో పాటు,హత్యాయత్నం కేసు పెట్టి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## నేడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకులు



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** 20 తేదీ జన్మదిన శుభ సందర్భంగా గుండెలలో దాచుకున్న తన అభిమానాన్ని ఆకాశమంత చాటుకొనేలా తన ఇంటి మిద్దపై కలర్ చాక్పీసులతో 15X 20 అడుగుల భారీ చిత్రలేఖనంతో చిత్రించి తన అభిమానాన్ని చాటుకున్నాడు రాళ్ళబూదుగూరు చెందిన సురేష్ కుమార్. స్వతహాగా వారి కుటుంబం ఎన్టీఆర్ వీరాభిమానులు కావడంతో, చిన్నప్పటినుండి ఎన్టీఆర్‌పై అభిమానం పెంచుకున్నారు. సురేష్ కుమార్ తాతకు తగ్గ మనవడిగా జూనియర్ ఎన్టీఆర్ పై కూడా అభిమాభిమానాన్ని పెంచుకున్న ఈయన జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా భారీ చిత్రమును తానే స్వయంగా చిత్రీకరించి హృదయం నిండా నిండి ఉన్న అభిమానాన్ని ఆనందంగా అందరితో పంచుకున్నాడు. ఈ చిత్రాన్ని చూసిన అందరూ మెచ్చుకోవడంతో పాటుగా పలువురు ప్రశంసిస్తూ వీరాభిమానిగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో శివ రాయల్, సంపత్, వాజిద్, వాసు, సుల్తాన్,తారక్ కుమార్, సుబ్రహ్మణ్యం, నాగ,జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## ఆవాసీయ బాలిక కేంద్రాన్ని సందర్శించిన సమగ్ర శిక్ష అధికారులు



**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జీవకోనలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవాసీయ బాలికా విద్యాలయ పాఠశాలను సోమవారం సమగ్ర శిక్ష జిల్లా ప్రత్యామ్నాయ పాఠశాలల సమన్వయ అధికారి డాక్టర్.చంద్రశేఖర్ నాయుడు, జిల్లా అసిస్టెంట్ ఏఎల్ ఎస్ సమన్వయకర్త మీనాక్షి,జిల్లా సమగ్ర శిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్ డాక్టర్. సుధాకర్‌లు పాఠశాలను సందర్శించి పిల్లలకి అందిస్తున్నటు వంటి భోజనం, వసతి సదుపాయాలు, పాఠశాల పరిసరాలు,పరిశుభ్రత లాంటి అంశాలను పరిశీలించి పిల్లలతో కలిసి భోజనం చేసి రుచి, నాణ్యతను కూడా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల వార్డెన్ హేమ,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ జాతీయ సమితి సభ్యుడిగా కత్తి రవి ఎన్నిక



**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్‌న్యూస్:** తిరుపతిలో జరుగుతున్న అఖిల భారత యువజన సమైక్య 17వజాతీయ యువజన మహాసభలను పెద్ద ఎత్తున నిర్వహించారు. జాతీయ మహాసభలను దిగ్విజయంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన కత్తి రవిని వైఎఫ్ తిరుపతి జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం గంధమనేని శివయ్య భవన్ నందు కత్తి రవి ఎన్నిక పట్ల నాయకత్వం శాలువ కప్పి హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా నీలం సంజీవరెడ్డి జయంతి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సోమవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నందు భారత మాజీ రాష్ట్రపతి, విశ్వవిద్యాలయం స్థాపనలో కీలక పాత్ర పోషించిన స్వర్గీయ నీలం సంజీవరెడ్డి 112వ జయంతి సందర్భంగా వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సిహెచ్. అప్పారావు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వర్సిటీ ఆవరణలోని నీలం సంజీవరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వి.సి అప్పారావు మాట్లాడుతూ.. 1913 మే 19 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఇల్లూరులో నీలం సంజీవరెడ్డి జన్మించారన్నారు. 1954 లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులుతో కలిసి ఎస్వీయు స్థాపనకు పునాదులు వేయడం జరిగింది అన్నారు. 1958 ఫిబ్రవరి 14న జరిగిన వర్సిటీ మొదటి కాన్వకేషన్ లో ఆయనకు గౌరవ "డాక్టర్ ఆఫ్ లాస్" డిగ్రీని ప్రధానం చేయడం జరిగిందన్నారు. సంజీవరెడ్డి దూరదృష్టి వల్లే ఈ విశ్వవిద్యాలయం ఏర్పడిందని, ఆయన ఆశయాలు తరతరాలకు మార్గదర్శక నిలుస్తాయని కొనియాడారు. అనంతరం వర్సిటీ రిజిస్ట్రార్ భూపతి నాయుడు మాట్లాడుతూ..నీలం సంజీవరెడ్డి ఒక మహనీయుడని, ఆయన సాదారణ జీవనం, నిస్వార్ధ సేవ, నిజాయితీ నేటి యువతకు ఆదర్శమని కీర్తించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ఇంజనీర్ ఇంచార్జ్ తాండవ కృష్ణ, అధ్యాపకులు, ఉద్యోగులు, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్‌కు ఆరు ఫిర్యాదులు



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** చిత్తూరు నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఆరు సమస్యలు అందాయి. సోమవారం నగరపాలక కార్యాలయంలో ఎంఈ వెంకటరామి రెడ్డి, ఏసీపీ నాగేంద్ర ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. అర్జీలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక అధికారులు పాల్గొన్నారు.

## ఉదయ్ కుమార్ కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే బియ్యపు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం గోపాలవనం నాయుడు బిల్డింగ్స్ కాకర్ల ఉదయ్ శేఖర్ చౌదరి ఇటీవలే కాలంలో అనారోగ్యంతో మరణించారు. వారి సతీ మణిని పరామర్శించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమున్న రాయల్. నియోజకవర్గం యువజన అధ్యక్షులు శ్రీవారి సురేష్, మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్, వేలూరు రమేష్ సంతాపం తెలిపారు.

## దేశభక్తి ఉట్టి పడేలా తిరంగా ర్యాలీ

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** పెళ్లకూరులో ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా దేశభక్తి ఉట్టి పడేలా తిరంగా ర్యాలీ యాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెళ్లకూరు మండల కేంద్రం నుండి నాయుడుపేట పూతలపట్టు 71 వ జాతీయ రహదారి పై వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కలిచేటి నరసింహులు, ఎంపిడిఓ ప్రమీలరాణి, మండల విద్యా శాఖ అధికారి మించల శంకరయ్య, బీజేపీ మాజీ మండల అధ్యక్షులు గోగుతోట్టు మురళి తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ సమస్యలకు సత్వరమే పరిష్కారం : తహశీల్దార్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు అర్బన్ పరిధిలో పి జి ఆర్ ఎస్ కార్యక్ర మంలో వచ్చిన రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించడం జరుగుతోందని చిత్తూరు అర్బన్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. సోమవారం నగరం లోని అర్బన్ తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్బన్ పరిధి లో భూ సమస్యలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు సత్వరమే పరిష్కరించి తిమ్మసముద్రం రెవిన్యూ దాఖలాలో 2, మాపాక్షి 3, దొడ్డిపల్లి 4, మురుకంబట్టు 4, కట్టమంచి 8 ఫిర్యాదిదారులకు వన్ బి అందించడం జరిగిందన్నారు.



## బియ్యం కార్డులకు దరఖాస్తు చేసుకోండి



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** బియ్యం కార్డులకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని రొంపిచెర్ల సచివాలయ కార్యదర్శి దశరథ శేఖర్ రెడ్డి సోమవారం తెలిపారు. కొత్త కార్డుల మంజూరుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. అలాగే రేషన్ కార్డులో పేర్లు తొలగింపు, నమోదు, చిరునామాలు మార్పు వంటివి చేసుకోవచ్చున్నారు. రేషన్ కార్డులో ఉన్నవారికి ఎవరికైనా ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చి ఉంటే కార్డును సెరండర్ చేయాలన్నారు. కార్డులోని ప్రతి ఒక్కరు ఈ కే వై సీ అప్డేట్ చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరు ఫోటోతో సహా, ఆధార్ కార్డు తప్పని సరిగా ఇవ్వాలన్నారు. దరఖాస్తులను పరిశీలించి, అర్హత ఉన్న వారికి బియ్యం కార్డు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సభ్యులు చేసుకోవాలని కోరారు.

## రహదారి భద్రతకు యాప్‌ను సద్వినియోగం చేసుకోండి




**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** జాతీయ రహదారిపై ప్రయాణించే ప్రయాణికుల భద్రత దృష్ట్యా స్వర్ణ టోల్ వేస్ కంపెనీ రూపొం దించిన సరికొత్త చరవాణి యాప్ 'వాహనదారులు ఈ యాప్ ను ఇన్స్టాల్ చేసుకొని ఆయా సేవలను పొందవచ్చని చీఫ్ ఆపరేషన్స్ అండ్ మెయింటనెన్స్ మేనేజర్ హరిపాండురంగస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చీఫ్ ఆపరేషన్స్ అండ్ మెయింటినెన్స్ మేనేజర్ హరి పాండురంగస్వామి సోమవారం బుధనం టోల్ ప్లాజా వద్ద ఆవిష్కరించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణ టోల్ వేస్ కంపెనీ చరవాణి యాప్ ఉపయోగించి తమ స్వర్ణ టోల్ వేస్ పరిధిలోని తడ నుంచి నెల్లూరు వరకు ఉన్న జాతీయ రహదారి– 16 వ జాతీయరోడ్డు భద్రతకు సంబంధించిన అంబులెన్స్, పెట్రో లింగ్, క్రేన్ తదితర సేవలను ఒక్క క్లిక్ ద్వారా సేవలను పొందవచ్చని ఆయన తెలిపారు. వాహనదారులు ఈ యాప్ ను ఇన్స్టాల్ చేసుకొని ఆయా సేవలను సద్వినియోగం చేసుకోవాలని చీఫ్ ఆపరేషన్స్ అండ్ మెయింటినెన్స్ మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఈనెల 21న చిత్తూరు డిఈఓ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**– ఉపాధ్యాయులకు ఐక్యవేదిక పిలుపు**

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పాఠశాలల పునర్వ్యవస్థీకరణ, బదిలీల లోని నిబంధనలను సవరించాలని కోరుతూ ఈనెల 21వ తేదీ బుధవారం చిత్తూరు డీఈఓ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పుత్తూరు డివిజన్ లోని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది. ఈరోజు స్థానిక పెన్షనర్స్ భవనంలో జరిగిన ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక సమావేశంలో వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు నిబంధనలు కనుగునంగా రూపొందించిన గత ప్రభుత్వం 117 జీవోను రద్దు చేయాలని తీవ్రమైన పోరాటం చేసిన తర్వాత నూతన ప్రభుత్వం 117 జీవోను రద్దు చేసినప్పటికీ, ఆశించిన ఫలితాలు ఉండేటట్లుగా చేయలేదని ఆరోపించారు. గతంలో ఆరు రకాల పాఠశాలలు ఉండగా వాటిని తొమ్మిది రకాల పాఠశాలలుగా మార్పు చేశారని, ప్రాథమిక పాఠశాల



అంటే ఒకటి నుండి ఐదు తరగతులకు ఉండాల్సింది బదులు వాటిని ఐదు రకాల పాఠశాలలుగా విడగొట్టారని సంఘాల నాయకులు పేర్కొన్నారు. దీనివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు విద్య దూరమయ్యే పరిస్థితి ఉందని, పెద్ద ఎత్తున బాలికలు నిరక్షరాస్యులుగా మిగిలిపోయే అవకాశం ఉందని సంఘాల నాయకులు తెలియజేశారు. ఈ నిబంధనలను సవరించాలని కోరారు. దాంతోపాటు ప్రాథమిక పాఠశాలల్లో తెలుగు మీడియం లో బాధను జరగాల్సి ఉండగా తెలుగు మీడియం లేకుండా చేసిన ఘనత మన ప్రభుత్వాలకు దక్కిందని, ఈ అసంబద్ధతను తొలగించి ఉపాధ్యాయ సంఘాలు పేర్కొన్న విధంగా తెలుగు మీడియంలో ప్రాథమిక పాఠశాలలను కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రతిపాదించిన బదిలీ నిబంధనలలో కూడా అనేక అసంబద్ధతలు ఉన్నాయని, వాటిని కూడా తొలగించి ఉపాధ్యాయులకు వెసులపాటు కల్పించే విధంగా బదిలీలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వంతో జరిగిన చర్చలు సఫలీకృతం కానందువల్ల 21 తేదీన జరిగే డీఈవో ఆఫీసు ముట్టడి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఉపాధ్యాయ పాల్గొని జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూటీఎఫ్, ఎస్టీయూ, ఏపీటీఎఫ్, పిఆర్టియు, ఆఫస్, హెచ్ఎమ్స్ అసోసియేషన్, పీడీల అసోసియేషన్ తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## యువతరానికి ఆదర్శం..పుచ్చలపల్లి సుందరయ్య



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేటి యువతరానికి కమ్యూనిస్టు దిగ్గజం దివంగత పుచ్చలపల్లి సుందరయ్య ఆదర్శమని సిపిఎం నేతలు అభిప్రాయపడ్డారు. సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా స్థానిక యశోదనగర్ లోని సిపిఎం జిల్లా కార్యాలయం వద్ద జిల్లా కమిటీ సభ్యురాలు డాక్టర్ పి.సాయి లక్ష్మి నాయకులతో కలిసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ.. ప్రజానీకానికి తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట, ఉండటానికి గూడు, చదువుకున్న ప్రతివారికి ఒక ఉద్యోగం కావాలని, అలాంటి సోషలిస్టు వ్యవస్థ ఉండాలని దానికోసం పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించిన మహోన్నత వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు. అలాంటి గొప్ప వ్యక్తి ఆశయ సాధనలో కలిసి నడవాలని యువతరానికి పిలుపునిచ్చారు. స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో సుందరయ్య మైలురాయిగా నిలిచాడన్నారు. ఈ పోరాట విలువలతోనే సుందరయ్య రాజకీయాల్లోకి అడుగు పెట్టారన్నారు. సమాజం కోసం త్యాగం చేయటం, ప్రజల పట్ల నమ్రత నమ్మకం, పోరాటాల పట్ల నిబద్ధత, మార్క్సిస్టు సిద్ధాంతం పట్ల అచంచల విశ్వాసం ఆయన వ్యక్తిత్వాన్ని పెంపొందించాయన్నారు. నేటి పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ పోరాటం చేయాలన్నారు. స్వాతంత్ర్యం అనంతరం నిర్మించిన పెట్టుబడిదారీ వ్యవస్థ సమాజా అసమాన తలను పెంచి పోషిస్తోంది. అలాంటి వాటికి వ్యతిరేకంగా ఉద్యమించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి.సుబ్రమణ్యం, సుద్దాల జయచంద్ర, నగర కార్యదర్శి వేణుగోపాల్, బుజ్జి, ప్రజాశక్తి జిల్లా మేనేజర్ ప్రసాద్, కెఆర్ఎస్. మన్యం, పద్మ, శ్రీనివాసులు, సురేంద్ర, సురేష్ పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి ఆలయంలో వైభవంగా ధ్వజారోహణ







**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం సుప్రభాత సేవతో మేల్కొల్పి శుద్ధి కైంకర్యాలు, అభిషేకం శుద్ధితోమాల సేవ పంచాంగ శ్రవణం అర్చన మొదటి గంట పుణ్యాహవాచన పూర్తి చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఉదయం 6 గంటల నుంచి రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల్ స్వామి సర్వసైన్యాధ్యక్షుడు విగ్నేశ్వరంతో కలిసి మాడవీధుల్లో ఊరేగారు. లోకకళ్యాణం కోసం నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలకు నిర్విఘ్నంగా జరగడానికి విఘ్నేశ్వరుని అష్టదిక్పాలకు ఆహ్వానించి ఆలయ మాడవీధుల్లో నిర్వహించే కార్యక్రమాన్ని కంకణ భట్టాచార్యులు నిర్వహించారు. అనంతరం ధ్వజ ప్రతిష్ట, రక్షాబంధనం, బేరి తాండవం, నవ సంధి, బలిహరణం, తిరుమల వీధి ఉత్సవం, 9.15 నుంచి 9:45 వరకు ధ్వజావరోహణ మిధునలగ్నం వేద పండితులు మంగళ వాయిద్యాలు నడుమ గరుడ అల్వార్ చిత్రపటం ఉన్న వస్త్రంతో పాటు పూలమాలల జోడించి ఆలయంలోని ధ్వజస్తంభాన్ని అధిరోహించారు. ఆలయంలో ఆస్థానం, సర్వదర్శనం శుద్ధి రెండవ గంట సర్వదర్శనం ఉత్సవర్ల సమర్పణ శుద్ధి రాత్రి గంట, సర్వదర్శనం వేద పండితులు మంత్రోచ్ఛారణ ఉత్సవమూర్తులు ఊంజల సేవ నిర్వహించారు. పెద్ద శేష వాహనంపై స్వామి వారిని ఉత్సవంలో సమర్పణ, అలరించిన సంగీత కచేరి తిరుమల తిరుపతి దేవస్థానం అన్నమాచార్య కళామందిర్ నిర్వహించిన సంగీత కచేరి భక్తులను ఎంతోగానో ఆకట్టుకునే విధంగా భక్తి గేయాలను ఆలపించారు. పెద్దశేష వాహనంపై వేణుగోపాలన విహారం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు సోమవార రాత్రి ఉభయ నాంచార్లతో పాటు పెద్ద శేష వాహనంపై భక్తులు, కోలాటాల చెక్కభజన మధ్య పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఊరేగింపు అనంతరం స్వామి వారు ఏకాంత సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీవో నాగ రత్న, ఆలయ అధికారి సురేష్ కుమార్ ప్రధాన అర్చకులు గోపాలచార్యులు, తరుణ్, శబరినాథ్, దాశరధి, ధనవంత్రి, రమేష్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. గ్రామం పూర్తిగా విద్యుత్ దీపాలంకరణ నిర్వహించారు.

# పీజీఆర్ఎస్ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

## జాయింట్ కలెక్టర్ విద్యాధరి

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ప్రజాసమస్యల పరిష్కార కార్యక్రమానికి ఫిర్యాదును సత్వరమే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి సంబంధిత అధికారులు ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్‌తో పాటు డిఆర్‌ఓ కె. మోహన్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనుపమ, విజయలక్ష్మి, చిత్తూరు ఆర్డిఓ శ్రీనివాసులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బాధితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** జిల్లా నలుమూలల నుండి వచ్చిన బాధితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత స్టేషన్ల హౌస్ ఆఫీసర్లకు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశించారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. 67 ఫిర్యాదులు బాధితులు తమ సమస్యలను ఎస్పీకి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు రవి మనోహరాచారి నాగభూషణరావు, సీఐలు సాదిక్ అలీ, కెవిఎస్ నాయుడు, జయచంద్ర, రామయ్య, ఇమ్రాన్ భాష, తిమ్మయ్య శేఖర్‌బాబు శ్రీనివాసులు, బాబి పాల్గొన్నారు.



# వైభవంగా ముగిసిన కల్యాణ వేంకటేశ్వరస్వామి వసంతోత్సవాలు

(మొదటిపేజీ తరువాయి)

ఆరాధన, పుణ్యాహవచనం, రాజోపచారం నిర్వహించారు. అనంతరం ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం చేపట్టారు. అర్ఘ్యపాద్య నివేదనలో భాగంగా క్షీర(పాలు), దధి(పెరుగు), మది(తేనె), నారికేళం(కొబ్బరినీళ్లు), హరిద్రోదకం(పసుపు), గంధోధకం(గంధం)తో స్నపనం నిర్వహించారు. వీటిని చక్రధార, శంఖధార, సహస్రధార, మహాకలశాబిషేకాలను వైఖనస ఆగమయుక్తంగా నిర్వహించారు. పురుష సూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలసూక్తం, విష్ణుసూక్తం, దశ శాంతి మంత్రములు, తైత్తరీయ ఉపనిషత్తు, దివ్య ప్రభందములో అభిషేక సమయంలో అనుసంధానము చేసే నిరాట్టమ పాశురాలను అర్చకులు పఠించారు. ఈ వేడుకలో ఒకో క్రతువులో ఒక మాల వంతున మొత్తం ఏడు రకాల మాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. ఇందులో కురువేరు (వట్టివేరులో ఒకరకం), వట్టివేరు, రోజా, మల్లె, సంపంగి, గులాబి, దవణం, తులసిమాలలు స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. కాగా సాయంత్రం 6 నుండి 7 గంటల వరకు ఊంజల్ సేవ, రాత్రి స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకుదర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేకశ్రేణి డెప్యూటీ ఈఓ పి. వరలక్ష్మీ, ఏఈఓ ఎం. గోపినాథ్, సూపరింటెండెంట్ వి. రమేష్‌బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు డి.ముని కుమార్, ఎం. ధోనీ శేఖర్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# టీటీడీ తులాభారంలో అవినీతి కుంభకోణం

## అక్రమాలపై విచారణ చేపట్టాలని విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ ఎస్పీకి ఫిర్యాదు

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** తిరుమలలోని తులాభారంలో భారీ స్థాయిలో అవినీతి అక్రమాలు చోటుచేసుకున్నాయని, వాటిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిందితులకు శిక్షపడేలా చూడాలని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ టిటిడి పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి ఫిర్యాదు చేశారు. సోమవారం ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయం ముందు భాను ప్రకాష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. వైసిపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి 2024 వరకు జరిగిన అవినీతి కుంభకోణంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలన్నారు. శ్రీవారి వస్త్రాలను సైతం వైసిపి ప్రభుత్వ పెద్దలు దారి మళ్లించారని ఆరోపించారు. టీటీడీలో గతంలో ఉన్న ఉన్నతాధికారులు విజిలెన్స్ సిబ్బందిపై కూడా పూర్తిస్థాయిలో విచారణ చేయాలని డిమాండ్ చేశారు. టీటీడీలోని పరకామణి నెయ్యి కల్తీ ప్రధానమంత్రి ముఖ్యమంత్రికి ఇచ్చే శ్రీవారి వస్త్రాలను సైతం తస్కరించారని ఆరోపించారు. తులాభారంలో భక్తులు సమర్పించే కానుకలు సైతం తస్కరించిన తీరు చూస్తుంటే అసలు వీరు మనుషులేనా అన్న అనుమానం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భక్తులు సమర్పించిన కానుకులను సగం లెక్క చూపి సగం దొంగతనంగా తీసుకెళ్లారని అనేకమంది భక్తులు తనకు ఫిర్యాదు చేశారన్నారు. టీటీడీని జనార్ధన క్షేత్రంగా మార్చి స్వామి వారి ఖజానాకు తూట్లు పొడిచారన్నారు. పరకామణిలో చోరీ చేసిన ఉద్యోగిని చెట్టు కింద పంచాయతీ చేసినట్లుగా విడిచి పెట్టారని గుర్తు చేశారు. తులాభారంలో చోరీ చేస్తూ పట్టుబడ్డ దొంగలపై కేసు నమోదు చేయకుండా విడిచిపెట్టారని చెప్పారు. మంగళవారం జరగబోయే టీటీడీ పాలక మండలి సమావేశంలో వీటిపై చర్చించడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా తులాభారంలో జరిగిన అవినీతి అక్రమాలపై టీటీడీ చైర్మన్ రాష్ట్ర ముఖ్యమంత్రి డిజిపి దృష్టికి తీసుకెళ్లి అవినీతిపరులకు శిక్షపడేలా భాను ప్రకాష్ రెడ్డి తెలిపారు.



జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె. సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్. లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232




## కార్యకర్తల కష్టం తో గెలిచాను ఎమ్మెల్యే బాను ప్రకాష్

**నగరి మేజర్‌న్యూస్:** నగరి నియోజకవర్గ కేంద్రం లో జరిగిన తెలుగుదేశం పార్టీ నగరి నియోజకవర్గ మిని మహానాడు -2025 కార్యక్రమం లో పాల్గొన్న నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున హాజరైన కార్యకర్తలు, నాయకులు.

## దళితి విద్యార్థి పై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి ఇంజనీరింగ్ చదువుతున్న దళిత విద్యార్థి జేమ్స్ పై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన అగ్రకుల రౌడీ మూకలపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని దళిత విద్యార్థికి రక్షణ కల్పించాలని కోరుతూ శ్రీకాళహస్తి అంబేద్కర్ సర్కిల్ వద్ద సిపిఎం. కెవిపిఎస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగిరి పుల్లయ్య. గంధం మణి. గురవయ్య. రాజా. గురునాథ్. రాధమ్మ. సంక్రాంతి వెంకటయ్య. వెంకటేష్. రమణయ్య. ప్రవల్లిక సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.




## వైఎస్ఆర్‌సీపీ నేతకు పరామర్శ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రా పురం మండలం లోని సి. రామాపురం పంచాయతీ నందు వైఎస్ఆర్ సీపీ నాయకుడు మునికృష్ణారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. తన కుడికాలి మోకాలుకు ఆపరేషన్ జరిగి ఇంటి వద్ద విశ్రాంతి



తీసుకుంటుండగా చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ద్వితీయ కుమారుడు, వైఎస్ఆర్‌సీపీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి సోమవారం పరామర్శించారు. మునికృష్ణారెడ్డి ఇంటికి వెళ్లి ఆయన యోగ క్షేమాలు తెలుసుకుని, ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తనకు సమాచారం ఇవ్వాలని సూచిస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట వెళ్లి పరామర్శించిన వారిలో పలువురు పార్టీ నేతలు, స్థానికులు వున్నారు.

## పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు తనిఖీ

**కార్వేటి నగరం మేజర్ న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ రాజా కుమారస్వామి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదో తరగతి పరీక్షలను నగిరి ఎంఈఓ శ్రీదేవి పరిశీలించారు.

## భగవద్గీత బోధకురాలికి గోల్డ్ మెడల్

**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరులో గడచిన మూడు సంవత్సరాల నుండి భగవద్గీతను ఏ విధమైన ప్రతిఫలం ఆశించకుండా బోధిస్తున్న ఎస్ తేజస్వి గోల్డ్ మెడల్ పొందింది. ఔత్సాహిక ఉపాధ్యాయురాలు మరియు భగవద్గీత బోధకురాలు ద్రాక్షాయిని ప్రకాష్ దంపతుల కుమార్తె తేజస్వి గడిచిన మూడు సంవత్సరాల నుండి భగవద్గీతను ఏ విధమైన ప్రతిఫలం ఆశించకుండా బోధిస్తూ ఉన్నది.ఆమె కృషిని పట్టుదలను గమనించి గుర్తించిన మైసూరు దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామి చేతుల మీదుగా తేజస్వి గోల్డ్ మెడల్ మరియు సర్టిఫికెట్ తీసుకుంది.ఈ సందర్భంగా సచ్చిదానంద స్వామి మాట్లాడుతూ సనాతన ధర్మంలో భాగమైన భగవద్గీతను పిల్లలకు బోధిస్తున్న తేజస్విని ప్రశంసించారు పిల్లలకు చిన్ననాటి నుండి భగవద్గీత గురించి నేర్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అలాంటి బాధ్యతను తేజస్వి తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా స్వామీజీ తెలియజేశారు.

# పరిసరాల పరిశుభ్రతతో అంటువ్యాధులు దూరం

**గుడిపాల, మేజర్‌న్యూస్:** పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని డాక్టర్ రష్మిత తెలిపారు. సోమవారం పానాటూరు గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రష్మిత మాట్లాడుత పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అంటువ్యాధులను దూరం చేయవచ్చుని డాక్టర్ రష్మిత తెలిపారు.. ఎంతోప్రతిష్టాత్మకంగా ప్రభుత్వంచేపట్టిన కార్యక్రమం ఉచిత వైద్య సేవకార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామానికి ప్రతి గడప గడపకు వైద్యుల పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రతి రోగులకు ఉచితవైద్య పరీక్షలు అందించడం జరుగుతుందని డాక్టర్ రశ్మిత తెలిపారు. గర్భవతులు మంచి పౌష్టికాహారాన్ని తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంవంతంగా ఉంటారని గర్భవతులకు డాక్టర్ రష్మిత తెలిపారు. శరీరంలో ఎటువంటి జబ్బు సంభవిస్తే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరీక్షలు చేయించుకోవాలని రోగులకు సూచించారు. బిపి, షుగర్, థైరాయిడ్,



వంటి రోగులకు పరీక్షలు నిర్వహించి వైద్యుల సలహాల ద్వారా, మందులు సక్రమంగా వాడితే వాటినిజయించవచ్చని డాక్టర్ తెలిపారు. నడవలేని పరిస్థితిలో తమ ఇంటి వద్దనే వైద్యం అందించడం జరుగుతుందని డాక్టర్ రష్మిత తెలిపారు. వేసవికాలంలో ఎక్కువ నీరు త్రాగాలని ప్రజలకు సూచించారు. పానాటూరుగ్రామంలో ఓపి ద్వారా 70 మంది నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రష్మిత, శివగామి, మనిమేగల, భారతి. 104 సిబ్బంది ప్రవీణపాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న 2 నెలల జీతాలు ఇవ్వాలి

**నగరి, మేజర్‌న్యూస్:** ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నాగరాజు ఏ ఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్. చిత్తూరు



జిల్లా స్కూల్ ఆయమ్మల సమస్యల పైన అయూనియన్ జిల్లా అధ్యక్షురాలు రాధ తులసి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు నాగరాజు అయమ్మల జిల్లా కార్యదర్శి జయకుమారి మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే ఇప్పించాలని ,2018 నుంచి 2021 వరకు సుమారు 36 నెలలు జీతాలు ,ఉమ్మడి జిల్లాలో 350 మందికి పూర్తిగా డబ్బులు ఇవ్వ లేదు. మిగతావారికి 18 నెలలు జీతాలు మాత్రమే ఇచ్చారు ఇ ప్పటికీ పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే ఇప్పించాలని కలెక్టర్‌ని కోరడం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ మీ సమస్యల పైన విద్యాశాఖ అధికారులతో చర్చలు జరిపి పరిష్కరిస్తామని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నాగరాజు అయ్యమ్మల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జయ కుమారి,రాధా ,కోకిల,లక్ష్మి, హాసీనా, తులసి ,రోజా మమత నిర్మలా జయంతి అయాలు పాల్గొన్నారు.

## కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41 వ వర్ధంతి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు మున్సిపాలిటీలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో సోమవారం ఉదయం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం టౌన్ కార్యదర్శి గిరిదర్ గుప్తా మాట్లాడుతూ... మే 19వ తేదీన సుందరయ్య వర్ధంతి సందర్భంగా అవి శ్రాంత పోరాట యోధుడు దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత ప్రజాసేవ కోసం పిల్లల సైతం వద్దనుకున్న మహానేత వారసత్వంగా వచ్చిన ఆస్తిని పార్టీ ఇచ్చిన త్యాగధనుడు ప్రజా యోధుడు నిలిచిన గొప్ప పార్లమెంటుకు అసెంబ్లీ సైకిల్ ఫైల్కనీ కట్టుకొని వెళ్లిన గొప్ప నాయకుడు తన పేరు కులాన్ని సూచిస్తుందని కులం తోకను తీసేసి సుందరయ్యగా పేరు మార్చిన ఆదర్శ మహనీయుడు సొంత ఊర్లోనే మొట్టమొదటిగా కూలి సంఘం పెట్టిన నాయకుడు రాష్ట్ర అభివృద్ధి కోసం ఏం చేస్తే బాగుంటుందని గ్రంథ చేసిన రచయిత నైజాం పాలకులకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటం నడిపిన పోరాటయోధుడు పార్లమెంటు భవనం దగ్గరికి సైకిల్లో వెళ్లేవారు. నిబద్దతో ప్రజా పనులు లీనమైన వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అన్ని తెలుసుకున్నప్పుడు. ప్రజా సేవకుడు అంటే కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజా, నాయకురాలు జయంతి, ధనమ్మ, రత్నమ్మ,లలిత,రాణి, జాహ్నవి, లక్ష్మయ్య, ప్రతాప్, బన్నీ, శ్రీరామయ్య, గంగప్ప, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

## ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ, ఐసిటీ అకాడమీ ఆధ్వర్యములో ఇంటర్నెట్ అఫ్ థింగ్స్ అనే అంశంపై వారం రోజులపాటు నిర్వహించే ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ లో సోమవారం నుండి ప్రాంభమయినదిని తెలిపారు. ఈ



కార్యక్రమానికి కెఈసి వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్. సునీల్ రాజ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్నాలజీ రంగంలో అభివృద్ధి మన జీవితాన్ని చాలా సులభతరం చేస్తోందిని..ఈరోజు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ గురించి చాలా తక్కువ మందికి తెలుసు అని. భవిష్యత్తులో ఈ టెక్నాలజి మన జీవితంలో ఒక ముఖ్యమైన భాగం కానుందని, ఇందుకు సంబంధించి ఎన్నో పరిశోధనలు, ప్రయోగాలు జరుగుతున్నాయని, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వచ్చిన తర్వాత మన జీవన విధానంలో పెను మార్పు కనిపిస్తుందని తెలిపారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఒక కొత్త రకమైన టెక్నాలజీ, ఈ టెక్నాలజి ఎలా పని చేస్తుంది అని అధ్యాపకులుగా మీరు తెలుసుకోవడం ఆవశ్యమని తెలిపారు.ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అనేది టెక్నాలజీ దేవలప్మెంట్, దీనిలో నెట్వర్కింగ్ ద్వారా ఎన్నో గాడ్జెట్లు కనెక్ట్ చేయబడతాయని, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌ని ఎల్ ఓ టి అని కూడా అంటారని తెలిపారు.దీని ద్వారా అన్ని గాడ్జెట్లు ఒకదానితో ఒకటి కనెక్ట్ అవుతాయి ఇంకా డేటా ఒకదానితో ఒకటి మార్పిడి చేసుకుంటాయని, ఇంకా అన్ని డివైజెస్ మధ్య ఇంటెగ్రేషన్ తెస్తుందని , ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ రాకతో భవిష్యత్తులో స్మార్ట్ హోమ్లు ఉంటాయని ఇందులో అన్ని డివైజెస్ ఒకదానితో ఒకటి అనుసంధానించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమములో ఐసిటి అకాడమీ రీజినల్ మేనేజర్ నగేష్ మాట్లాడుతూ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అనే పదాన్ని మొదట కెవిన్ ఆష్టన్ ఉపయోగించారని, భవిష్యత్తులో పెద్ద కంపెనీలు కూడా ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ లో నడుస్తాయని..ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ రాకతో మన పని చాలా సులభం అవుతుందని, ఈ టెక్నాలజీ రాకతో మన జీవన ప్రమాణాలు కూడా చాలా ఉన్నతంగా ఉంటాయని అంతేకాక ఈ టెక్నిక్ చాలా ప్రతికూలతలు కూడా ఉన్నాయని తెలిపారు భవిష్యత్తులో, ప్రతిదీ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ తో ఇంటర్నెట్కు కనెక్ట్ చేయబడుతుంది. అటువంటి పరిస్థితిలో, వ్యక్తిగత గోప్యత పబ్లిక్ చేయబడే ప్రమాదం కూడా గణనీయంగా పెరుగుతుంది. అంతే కాకుండా ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వచ్చిన తర్వాత ప్రజల ఉద్యోగాలు కూడా పెద్ద ఎత్తున పోయే అవకాశం ఉందని తెలిపారు కనుక అధ్యాపకులు ఎల్ ఓ టి ని అధ్యయనం చేయవలసిన అవసరం ఎంతయినా ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమములో ఐ సి టి అకాడమీ టెక్నికల్ కె.శివ గోపాల్, కళాశాల ప్రిన్సిపాల్ డా . ఎస్ సుధాకరబాబు, వైస్ ప్రిన్సిపాల్ డా . ఎస్ .భాస్కరన్, ఆర్ డి విభాగాధిపతి డా . జిన్. కోదండరామయ్య ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ డి.జయకుమార్, పిఆర్ఓ ప్రవీణ్ కుమార్ మరియు ఆధ్యాపకులు పాల్గొన్నారు.

